## ఎంపీ నామా పరామర్శ

ఖమ్మం, ఫిబ్రవరి 22: మధిరకు చెందిన విశ్రాంత పోలీస్ అధికారి ప్రసాద్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న ఎంపీ నామా నాగేశ్వరరావు గురువారం బాధితుడి కుటుంబ సభ్యులకు కాల్ చేసి పరామర్శించారు. ప్రసాద్ త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు.

## సీసీరోడ్డుకు శంకుస్థాపన



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీటీసీ

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 22: మండల కేంద్రంలోని మంగాపేటబజార్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.4లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు గురువారం ఎంపీటీసీ షేక్ మస్తాన్‌వలీ శంకుస్థాపన చేశారు. చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, చిన్నంరాము, షేక్ హుస్సేన్, శ్రీపాలశెట్టి తిరుపతిరావు, షేక్ బాజీ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 22: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పాతర్లపాడుకు చెందిన నేలమర్రి రామచంద్రు(73) ఈ నెల 16న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆయనకు భార్య చిలకమ్మ, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలేశారు..



- నిరుపయోగంగా దర్శనమిస్తున్న మధిర మండల స్త్రీ శక్తి భవనం
- అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా ప్రభుత్వ కార్యాలయం
- వేరే ఆఫీసుల్లో విధులు నిర్వహిస్తున్న ఈజీఎస్, ఐకేపీ సిబ్బంది
- దూరంగా ఉండటం కారణంగా చెబుతున్న విభాగాల బాధ్యులు
- కానీ ఆ పక్కనే పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్, అటవీ కార్యాలయాలు

మధిర, ఫిబ్రవరి 22 : లక్షల రూపాయలు వెచ్చించి కార్యాలయాలు నిర్మించాక వాటిని వినియోగించకుండా లక్షణంగా వదిలేస్తున్నారు కొన్ని శాఖల అధికారులు. దీంతో ప్రజాధనం వృథా అవుతున్నట్లవుతోంది. పైగా ఆ కార్యాలయాలు నిరుపయోగంగా మారడంతో వాటిని కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. ఇందిరా క్రాంతి పథం, గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయాల కోసం 2011లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రూ.35 లక్షలతో మధిరలో స్త్రీ శక్తి భవనాన్ని నిర్మించింది. అప్పటి డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టివిక్రమార్క ఈ భవనానికి శంకుస్థాపన చేసి నిర్మాణాన్ని పూర్తి చేయించారు. కానీ ఇన్నేళ్లయినా ఇటు ఐకేపీ అధికారులుగానీ, అటు ఈజీఎస్ అధికారులుగానీ ఈ భవనాన్ని వినియోగించుకోవడం లేదు. ఈ కార్యాలయంలో విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు ఉన్నాయంటూ ఇటువైపు కనీసం కన్నెత్తి కూడా చూడలేదు. పైగా ఈజీఎస్ అధికారులు మధిర మండల పరిషత్ కార్యాలయంలోనూ, ఐకేపీ అధికారులు ఆ పక్కనే ఉన్న మహిళా వృత్తి శిక్షణ కేంద్రంలోనూ విధులు నిర్వహించుకుంటున్నారు.



స్త్రీ శక్తి కోసం ఏర్పాటు చేసిన బోర్‌వెల్

### వారికి లేని ఇబ్బందులు వీరికే ఉన్నాయంట..

అయితే ఈ స్త్రీ శక్తి భవనం పక్కనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, అటవీ శాఖ కార్యాల యం కూడా ఉన్నాయి. ఆయా శాఖల అధికారులు తమ తమ కార్యాలయాల్లో విధులు కూడా నిర్వహించుకుంటున్నారు. కానీ అక్కడే ఉన్న స్త్రీశక్తి భవనంలో మాత్రం ఐకేపీ, ఈజీఎస్ అధికారులు పనిచేయ డం లేదు. ఆ కార్యాలయం దూరంగా ఉందని, అక్కడికి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు.

### అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా..

ఐకేపీ, ఈజీఎస్ అధికారులు ఈ స్త్రీశక్తి భవనాన్ని వినియోగించకపోవడంతో అది అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతోంది. రాత్రి వేళల్లో కొందరు మందుబాబులు ఇందులోకి వచ్చి అక్కడ మద్యం తాగుతున్నారు. ఇంకొందరైతే కార్యాలయ తాళాలు పగులగొట్టి లోపలికి వెళ్లి అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నారంటూ స్థానికులు వాపోతున్నారు. పైగా ఈ కార్యాలయంలో మోటార్లు, ఫ్యాన్లు, టేబుళ్ల వంటి విలువైన సామాన్లు ఉన్నా వాటికి భద్రత లేకుండా పోతోంది.

## మంత్రిని కలిసిన విజయ డెయిరీ డీడీ



రఘునాథపాలెం, ఫిబ్రవరి 22: ఖమ్మం జిల్లా విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టీ.ధన్‌రాజ్.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇప్పటి వరకూ ఇక్కడ డీడీగా పనిచేసిన కుమారస్వామి ఆయన మాతృశాఖ అయిన పశుసంవర్ధక శాఖకు బదిలీపై వెళ్లడంతో ఆ స్థానంలో జనగామలో డీడీగా ఉన్న ధన్‌రాజ్ వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం ఖమ్మంలో ఆయన మంత్రి తుమ్మలను కలిసి మొక్కను అందజేశారు. డెయిరీ అభ్యున్నతికి పాటుపడాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డీడీకి సూచించారు.

## కేపీఎల్ క్రికెట్ టోర్నీ షురూ..



పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ కూరపాటి ప్రదీప్

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 22: నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో గురువారం ఖమ్మం ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) క్రికెట్ టోర్నీ షురూ అయ్యింది. ఈ పోటీలను కేపీఎల్ కన్వీనర్ డాక్టర్ కూరపాటి ప్రదీప్, జిల్లా యువజన క్రీడల అధికారి సునీల్‌రెడ్డి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డే అండ్ నైట్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నామని, క్రికెట్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై క్రీడలను ఆస్వాదించాలని కోరారు. తొలి మ్యాచ్ జీవీ మాల్, మిఠాయి పొట్లం జట్ల మధ్య జరిగింది. నిర్వాహకులు మహ్మద్ మతీన్, వేముల వెంకట్, బాణాల లక్ష్మన్, నరాల నరేష్, ఏలంకి శ్రీకాంత్, కురువెళ్ల ప్రవీణ్, జీవీ మాల్ అధినేత గుర్రం సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## 'పశువైద్యులను బద్నాం చేసే కుట్రలు సరికాదు'

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 22: రాయితీ గొర్రెల పంపిణీ పథకంలో అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ, ఇందుకు మండల పశువైద్యులు కారణమంటూ వస్తున్న ఆరోపణలు సరికాదని జిల్లా పశువైద్యుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎం.ఉపేందర్, పీ.అశోక్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పశువైద్యులను బద్నాం చేస్తూ వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. నాటి ప్రభుత్వం 2017లో గొల్ల కురుమలకు రాయితీ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. గొర్రెల కొనుగోలు నుంచి వాటిని లారీల్లో గ్రామాలకు చేర్చే వరకూ అన్ని బాధ్యతలూ కాంట్రాక్టర్లవేనన్నారు. ఇందులో పశువైద్యులకు ఎలాంటి సంబంధమూ లేదన్నారు. కాగ్ నివేదిక ప్రకారం ఒకే నెంబర్‌పై ఇన్‌వాయిస్‌లు రాయడం, వాటిల్లో దిద్దుబాట్లు ఉండడం, క్రమసంఖ్యలు లేకపోవడం, నకిలీ ఇన్‌వాయిస్‌లు ఉండడం వంటివి జరిగాయన్నారు. అయితే వీటిల్లో వేటితోనూ పశువైద్యులకు సంబంధం ఉండదన్నారు. ఈ క్రమంలో వైద్యుల వ్యక్తిత్వంపై కొందరు నిరాధార ఆరోపణలు చేయడాన్ని తమ సంఘం తరపున ఖండిస్తున్నట్లు చెప్పారు.

## మోదీ దిష్టిబొమ్మ దహనం



తిరుమలాయపాలెం : దమ్మాయిగూడెంలో రోడ్డుపై మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రైతులు



సత్తుపల్లి : మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న అఖిలపక్ష నాయకులు

తిరుమలాయపాలెం/సత్తుపల్లి/పెనుబల్లి, ఫిబ్రవరి 22: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తున్న రైతులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో ఓ రైతు మృతిచెందాడు. రైతు మృతికి నిరసనగా గురువారం జిల్లా వ్యాప్తంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు. జాతీయ రహదారిపై రైతులు రాస్తాకోరో నిర్వహించి అనంతరం ప్రధానమంత్రి మోదీ దిష్టిబొమ్మను దహనం

### కొణిజర్లలో...

కొణిజర్ల, ఫిబ్రవరి 22: పంజాబ్ రైతులపై హర్యానా బీజేపీ ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించడాన్ని నిరసిస్తూ గురువారం కొణిజర్ల సెంటర్‌లో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను రైతు సంఘాల నాయకులు దగ్ధం చేశారు. తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, వేముల కొండ, రమేష్, పఠాన్ ఖాసీంఖాన్, స్వర్ణ రమేష్, బంటు లచ్చన్న, పాగంటి సుదర్శన్, బాణోతు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం కమాన్‌బజార్, ఫిబ్రవరి 22: రైతులపై కేంద్ర ప్రభుత్వ హింసాత్మక, కాల్పులకు నిరసనగా గురువారం వామపక్షాల ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.



ఖమ్మం నగరంలో..

## ప్రాణం తీసుకోబోయింది.. పోలీసులొచ్చి కాపాడారు



రిజర్వాయర్‌లో దూకిన మహిళ, బయటకు తీసుకొస్తున్న పోలీసులు

వైరా టౌన్, ఫిబ్రవరి 22: ప్రాణం తీసుకోబోయిన ఓ మహిళను పోలీసులు కాపాడారు. వైరా 15వ వార్డు దిద్దుపూడికి చెందిన సామినేని సౌజన్య, వైరాకు చెందిన సామినేని వంశీ కొన్నేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి నాలుగేళ్ల పాప కూడా ఉంది. వీరి కుటుంబంలో కొన్నేళ్లుగా గొడవలు జరుగుతున్నాయి. వీటిని భరించలేని స్థితిలో ఆత్మహత్యే శరణ్యమని సౌజన్య భావించింది. గురువారం వైరా రిజర్వాయర్ వద్దకు వెళ్లింది. తన సెల్ ఫోన్, స్కూటీ తాళం, చెప్పులను విడిచింది. రిజర్వాయర్‌లో దూకింది. ఆ క్షణాన ఆమెకు తన పాప గుర్తుకొచ్చిందో.. చావాలనుకోవడమనే తన తప్పిదాన్ని గుర్తించిందో తెలీదుగానీ, నీళ్లలో పడగానే.. 'కాపాడండి.. కాపాడండి..' అంటూ గట్టిగా అరిచింది. అటుగా వెళుతున్న స్థానికులు విని, వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్సై, పోలీసులు ఆగమేఘాలపై అక్కడకు చేరుకున్నారు. తాడు సాయంతో ఆమెను బయటకు తీసుకొచ్చారు. స్థానిక ఆస్పత్రిలో చేర్పించారు. వెంటనే స్పందించి, నిండు ప్రాణాన్ని కాపాడిన ఎస్సైని, పోలీసులను స్థానికులు అభినందించారు. కేసు నమోదైంది.

### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **జన్ను ప్రసాద్**, S/o: **పురుషోత్తం**, **వయస్సు** : 50సం||లు, **నివాసం** : ఎర్రుపాలెం గ్రామం మరియు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మధిర సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా పరిషత్ ఎర్రుపాలెం మండల ఎర్రుపాలెం గ్రామపంచాయితీ పరిధిలోని ఎర్రుపాలెం గ్రామం నందు గల ఇంటినెం. 4-63/2 గా గల ఆర్‌సిసి గృహము నిర్మాణ వైశాల్యం (టాయిలెట్స్‌తో సహ) 260.00 చ||అ|| **డాక్యుమెంట్ నెం. 2506/2022**, కరంటు మీటరు, నీటి పంపు కనెక్షన్ యుక్తముగా గల మొత్తం స్థల విస్తీర్ణము : 222-22 చ||గ|| ( 185.79 చ||మీ||) స్థిరాస్థికి హద్దులు : **తూర్పు:** దేవరకొండ కోటయ్య గారి ఇల్లు **దక్షిణము :** గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర :** పులి గిరీశమ్మ గారి ఇల్లు, **ఉత్తరం :** దేవరకొండ నాగమణి గారి స్థలం.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కొత్తగూడెం బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని 1).**ఉదారపు నాగార్జున, వయస్సు** : 34సం||లు, తండ్రి : నాగేశ్వరరావు, 2). **భూక్యా ఐశ్వర్య, వయస్సు** : 28సం||లు, తండ్రి : భూక్యా రాంజ్య, వృత్తి : గృహిణి, భర్త : ఉదారపు నాగార్జున, ఇరువురి **నివాసం** : ఇ.నెం. 11-8-42, లెనిన్ నగర యన్.యస్.టి. రోడ్డు, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంత రములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని బుర్హాన్‌పురం బస్ డిపో రోడ్డు నందు గల AC Sheet Roof House ఖాళీ యుక్తముగా గా గల మున్సిపల్ ఇంటి నెం. 11-9-57 PART, విస్తీర్ణము : 62.00చ||గ|| =51-84చ||మీ||, **డాక్యుమెంట్ నెంబర్ : 12688/2019,** నిర్మాణ వైశాల్యం : AC Sheet Roof : 115-56 Sq.Feet, Total Joint Lane : 30-00 Sq.yards in this individual 1/2 Share 15-00 Sq.yards ఖాళీ యుక్తముగా గలట్టి ఈ విక్రయాస్తికి హద్దులు : **తూర్పు** : మల్లూరి యల్లయ్య గారి ఇల్లు మరియు ఖాళీ స్థలము, **పడమర** : అంచా నారాయణ గారి ఇల్లు, **ఉత్తరం** : పసుపులేటి వెంకటేశ్వర్లు మరియు ఏపూరి రాములమ్మ గారి ఇల్లు, **దక్షిణము** : నా యొక్క ఇదే ఇంటి నెం. 11-9-57 PART ఖాళీ స్థలము మరియు మీకు మరియు నాకు సమాన హక్కు గల జాయింట్ గల్లీ

**దండా సుధాకర్‌రావు**
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9399311809

### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కుక్కల వెంకటేశ్వర్లు**, S/o: **మంగయ్య, వయస్సు** : 61సం||లు, **వృత్తి** : వ్యవసాయం, **నివాసం** : గార్లపాడు గ్రామం, బోనకల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు మధిర సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని ఖమ్మం జిల్లా పరిషత్ బోనకల్ మండల పరిషత్ గార్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని 266-78 చ||గ|| లు విస్తీర్ణముగా గల స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము మరియు యిట్టి స్థలంలో గల ఇంటి నెం. 2-74 యొక్క ఆర్‌సిసి కట్టుబడి విస్తీర్ణము : 1142-56 చ||అ|| **డాక్యుమెంట్ నెం. 1947/2023,** ఆర్‌సిసి టాయిలెట్స్ కట్టుబడి విస్తీర్ణము : 30 చ||అ|| కరెంటు మీటరు పంపు యుక్తముగా గల స్థిరాస్తికి హద్దులు :**తూర్పు:** ముత్తారపు రామారావు గారి ఇల్లు, **దక్షిణము:**గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర** : గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : వరికూటి విజయరాజుగారి ఇల్లు.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

## విద్యతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్



విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేస్తున్న ఎస్సై, డీవైఎఫ్ఐ నాయకులు

బోనకల్లు, ఫిబ్రవరి 22: విద్యతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని ఎస్సై మధుబాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని రావినూతల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. గుగులోత్ నరేష్, పుల్లయ్య, సీహెచ్.వెంకటేశ్వరరావు, సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులకు సన్మానం

వైరా టౌన్, ఫిబ్రవరి 22: గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగోన్నతితో బదిలీ అయిన ప్రధానోపాధ్యాయులను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, జడ్పీటీసీ సభ్యురాలు నంబూరి కనకదుర్గ గురువారం సన్మానించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వెలిశెట్టి నర్సింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మొత్కూరు మధు, మాధవరావు, చావా శ్రీనివాసరావు, వాసిరెడ్డి శ్రీనివాసరావు, డి.సత్యనారాయణ, కూరాకుల సైదయ్య, పొదిల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన

వైరా టౌన్, ఫిబ్రవరి 22: వైరా మండలం తాటిపూడి గ్రామంలో సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ గురువారం శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజసాయిమందిరంలో అన్నదానం

పెనుబల్లి, ఫిబ్రవరి 22: మండలంలోని వీఎం.బంజరలో ఉన్న రాజసాయి మందిరంలో గురువారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ జన్నారెడ్డి విజయనరసింహారెడ్డి, ఉమారాణి, భీమిరెడ్డి శ్యామల, బేబి పాల్గొన్నారు.

## వసతిగృహం పరిశీలన

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 22: పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతిగృహాన్ని బుధవారం రాత్రి ఎమ్మెల్యే మట్టా రాగమయి సందర్శించారు. వసతిగృహంలో బాలికలకు వసతి, ఆహారం, భద్రత, ఆరోగ్యం, విద్యా ప్రగతిపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట వార్డెన్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎస్సైకి సన్మానం

టేకులపల్లి, ఫిబ్రవరి 22: మండలంలోని బోడు ఎస్సైగా ఇటీవల విధుల్లో చేరిన శ్రీకాంత్‌ను ఎంపీపీ భూక్యా రాధ, బీఆర్ఎస్ నాయకులు గురువారం పోలీస్ స్టేషన్‌లో సన్మానించారు. ఇర్పా లక్ష్మీనారాయణ, భూక్యా సైదులు నాయక్, బానోత్ వాలునాయక్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు టీకాలు వేయించాలి



పిల్లలకు టీకాలు వేయిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 22: చిన్నారులకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సత్తుపల్లి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ తలారి సీతారాం అన్నారు. సత్తుపల్లిలో జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. పిల్లలకు హెపటైటిస్-బీ, బీపీటీ, పోలియో, మిజిల్స్, పెంటావాలెంట్ టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుమతి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వర్టుపై రక్తపు మరకలు

### భయాందోళనలో సరిహద్దు గ్రామాల ప్రజలు

వేంసూరు, ఫిబ్రవరి 22: మండల పరిధిలోని కుంచపర్తి, ఆంధ్రా సరిహద్దు గ్రామమైన నూతిపాడు గ్రామాల మధ్య భారీగా రక్తపు మరకలు ఉండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఆంధ్రా సరిహద్దు గ్రామాల మందుబాబులు రోజూ ఆ కల్వర్టుపై అర్ధరాత్రి వరకు విచ్చలవిడిగా మద్యం తాగి ప్రజలను భయపెట్టేందుకు చేశారు.. ఆకతాయిలు చేశారా అనేది తేలాల్సి ఉంది. సమాచారం అందుకున్న వేంసూరు పోలీసులు హెడ్‌కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్ వెంకటరత్నం ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి స్థానికులను విచారించారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న 594 మందిపై కేసులు నమోదు

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 22: ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న 594 మందిపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, పబ్లిక్ న్యూసెన్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమన్నారు. రాత్రిళ్లు ఏ పని లేకుండా రోడ్లపై సంచరించకూడదన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరమైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి వారిపై నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.

## వింత ఆకారంలో లేగ దూడ జననం

కూసుమంచి, ఫిబ్రవరి 22 : బోడియాతండాకు చెందిన ఓ పాడి రైతు ఆవును పెంచుతున్నాడు. ఆ ఆవు గర్భం దాల్చింది. గురువారం రాత్రి లేగ దూడను ప్రసవించింది. ఆ దూడ వింత ఆకారంలో పుట్టి తర్వాత కొద్దిసేపటికే మృతిచెందింది. దూడ కళేబరాన్ని చూసేందుకు గ్రామస్తులు ఆసక్తి కనబరిచారు. జన్యులోపాల కారణంతో దూడ వింత ఆకారంలో జన్మించిందని, ఇది చాలా సహజమని పశువైద్యాధికారులు తెలిపారు.

## గురుకుల ఉద్యోగాలు సాధించిన కేజీబీవీ సిబ్బంది

కూసుమంచి, ఫిబ్రవరి 22: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో పనిచేస్తున్న నలుగురు సిబ్బందికి ఇటీవల ప్రకటించిన గురుకుల ఫలితాల్లో ఉద్యోగాలు సాధించారు. తమ పాఠశాలలో పనిచేస్తున్న లత, సరిత, నందిని, స్వాతి అనే నలుగురికి గురుకుల ఉద్యోగాలు రావడం చాలా సంతోషంగా ఉందని స్పెషల్ ఆఫీసర్ అజితకుమారి అన్నారు.

## తిరుపతమ్మ మాలధారుల ఇరుముడులు

కూసుమంచి, ఫిబ్రవరి 22: మండలంలోని కూసుమంచి, గట్టుసింగారం, నర్సిహులగూడెం, గంగబండతండా, పోచారం పెరికసింగారం, లోక్యాతండా కోక్యాతండా తదితర గ్రామాల్లో తిరుపతమ్మ మాలధారణ చేసిన స్వాములు శుక్రవారం అమ్మవారి కల్యాణం సందర్భంగా ఇరుముడులతో పెనుగంచిప్రోలుకు వెళ్లారు. గురువారం గురుస్వాముల ఆధ్వర్యంలో మాలధారులు ఇరుముడి కట్టుకొని ఊరేగింపుగా బయలుదేరి వెళ్లారు.

## ప్రజలకు సేవలందించినప్పుడే అధికారులకు గుర్తింపు

మధిర, ఫిబ్రవరి 22: ప్రజలకు సేవలందించినప్పుడే అధికారులకు గుర్తింపు వస్తుందని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన అంబటి రమాదేవి సూర్యాపేట జిల్లా కోదాడకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మున్సిపల్ పాలకపక్షం ఆధ్వర్యంలో ఆమెను సన్మానించారు. కమిషనర్ అహ్మద్‌షఫీఉల్లా, కౌన్సిలర్లు మాధవి, మేడికొండ కళ్యాణి, బిక్కి అనిత, తొగరు వరలక్ష్మి, సయ్యద్ ఇక్బాల్, అప్పారావు, కోఆప్షన్ సభ్యులు కటారి రాఘవరావు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం



మాట్లాడుతున్న జడ్పీటీసీ శీలం కవిత

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 22: ఎర్రుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం జీవీఎన్.రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను ఎస్‌జేకేఎం కళాశాల డైరెక్టర్ దండెం సత్యనారాయణరెడ్డి, కరస్పాండెంట్ సౌజన్య విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ అందజేశారు. జడ్పీటీసీ శీలం కవిత, ఎంపీపీ దేవరకొండ శిరీష, ఎంఈవో వై.ప్రభాకర్, చీదెళ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పీవీఎన్ శేఖర్, సూర్యనారాయణ, పెరుమాళ్ల శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, శశికళ, కరీమున్నీస్సాబేగం, కుటుంబరావు, దత్తాత్రేయకుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయికి సన్మానం



ఎమ్మెను సన్మానిస్తున్న గౌడ నాయకులు

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 22: తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమరగాని వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిని గురువారం సన్మానించారు. నాయకులు బోడపట్ల వెంకన్నగౌడ్, కట్టెకోల వెంకన్నగౌడ్, ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పర్సా రమేష్, సందీప్‌గౌడ్, గూడూరు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## జలగంనగర్ పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్



విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 22: మండలంలోని జలగంనగర్ ఉన్నత పాఠశాలను గురువారం అదనపు కలెక్టర్ మదుసుధన్‌నాయక్ సందర్శించారు. పదో తరగతి ఇంగ్లీష్, తెలుగు మీడియం విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలో పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంఈవో, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.

## వ్యవసాయ రంగంలో తెలంగాణ అగ్రగామి

### కోల్డ్ స్టోరేజీ ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

కల్లూరు, ఫిబ్రవరి 22: వ్యవసాయ రంగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఉన్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తల్లాడ మండలం అన్నారుగూడెంలో నూతనంగా నిర్మించిన భద్రాద్రి కోల్డ్ స్టోరేజీని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం తుమ్మల మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతాంగ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు రాగమయి, రాందాస్‌నాయక్, హనుమంతరెడ్డి, చావా శ్రీనివాసరావు, మారెళ్ల మమత, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నల్లమల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## స్వర్ణామృత పాశనతో అద్భుత ఫలితాలు



మెడిసిన్ తాగిస్తున్న లోకేశ్వరరావు

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 22: పిల్లల దీర్ఘాయువుకు స్వర్ణామృత పాశన ఆయుర్వేద మెడిసన్‌తో అద్భుత ఫలితాలు ఉంటాయని వికాస తరంగిణి జిల్లా కన్వీనర్ చల్లగుండ్ల లోకేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో 16 ఏళ్లలోపు వారికి ప్రతినెలా 18 నెలల పాటు వేయించాలని, దీనివల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుదల, స్మరణశక్తి, గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి పెరుగుతుందని తెలిపారు. వివరాలకు 9948924056ను సంప్రదించాలని కోరారు.

## సీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠ



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదినారాయణ

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 22: మండల పరిధిలోని రుద్రాక్షపల్లిలో సీతారామచంద్రస్వామి ఆలయం ప్రతిష్ఠా మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణకర్తలు దాసరి జైపాల్‌రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. పూచి చిలకమ్మ, ధనలక్ష్మి, దాసరి శ్రీధర్‌రెడ్డి, దాసరి సాయివర్ధన్‌రెడ్డి, దాసరి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.